18 వ వసంతంలోకి ... సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 20 ఫిబ్రవరి 2025 పేజీలు : 13

### మహిళా కుట్టు మిషన్లకు

# పని కల్పించే బాధ్యత నాదే...

- కుట్టు మిషన్లతో మహిళలకు ఇంటి వద్దనే స్వయం ఉపాధి
- వికారాబాద్ నియోజక వర్గానికి టెక్స్‌టైల్ పార్క్ తీసుకురావడానికి మళ్లీ ప్రయత్నిస్తున్న - ఐదేళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయిస్తున్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- ఎస్సీ కార్పొరేషన్‌లో ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సీ మహిళలకు కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు అందజేత



మహిళలకు కుట్టు మిషన్లు,సర్టిఫికెట్లు అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19):మహిళల కుట్టు మిషన్లకు పని కల్పించే బాధ్యత నాదేనని,కుట్టు మిషన్లతో మహిళలకు ఇంటి వద్దనే స్వయం ఉపాధి లభిస్తుందని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్మ విద్యాలయ ఆవరణలో ఎస్సీ కార్పోరేషన్ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 105 మంది యస్ సి మహిళలకు కుట్టు మిషన్లను మరియు సర్టిఫికెట్లను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కుట్టు మిషన్లు, శిక్షణ సర్టిఫికెట్లను అందుకుంటున్న అక్కా చెల్లెల్లకు నా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కుట్టు మిషన్లతో మహిళలకు ఇంటి దగ్గరనే ఉపాధి దొరుకుతుందని తెలిపారు.మహిళలకు నాలుగు డబ్బులు వచ్చి వారి కుటుంబం మంచిగా బతకాలని రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి,కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మిగతా 3లో

# అక్రమ ఇసుక రవాణాకు

## అడ్డాగా మారిన దిర్సంపల్లి

- వరుసగా రాత్రి సమయాల్లో అక్రమ ఇసుక రవాణా
- అధికారుల పర్యవేక్షణలోపంతో విచ్చలవిడిగా ఇసుక తరలింపు
- అనుమతులు ఒకచోట డంపింగ్ మరోచోట
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



పర్మిషన్ ఉన్నచోట స్కూల్ ఆవరణలో నాలుగు ట్రిపులా ఇసుక

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలో ఇసుక దందా జోరుగా కొనసాగుతోంది. ఇసుక తరలింపు కోసం అధికారుల నుండి అనుమతులు తీసుకున్న నిబంధనలకు పాతర వేస్తూ ఇష్టారాజ్యంగా వాహనదారులు వ్యవహరిస్తున్నారు. మిగతా 3లో

### అక్కడ ధరఖాస్తులు

# చాలా కాస్ట్‌లీ గురూ...!

- మీసేవ రుసుముకన్నా అప్లికేషన్‌ల ధర అధికం
- అడిగేవారు లేక అడ్డగోలు వసూళ్ళు
- ప్రభుత్వ కార్యాలయాల ముందు వ్యాపారుల వద్దన
- పేదలకు భారంగా మారిన దరఖాస్తుల కొనుగోలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): నిత్యం ప్రభుత్వ కార్యాల యాలకు ఏదో ఒక సర్టిఫికెట్ కోసం వచ్చే వారి సంఖ్య అధికంగానే ఉంటుంది. తమకు కార్యాలయం నుండి ఎలాంటి ధృవ పత్రాలు కావాలన్నా నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవలసి ఉం టుంది. సరిగ్గా ఇదే అంశాన్ని తమకు అను కూలంగా మార్చుకు నేందుకు దర ఖాస్తు ఫారాలను అమ్ము కునేందుకు కార్యాలయాల ముందు కొంతమంది దుకాణాలు పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారు. స్వయం ఉపాధి ద్వారా జీవనం కొన సాగించే వారి ప్రక్రియ అందరికీ ఆదర్శంగా నిలవాలే కాని తమ దగ్గరకు వచ్చిన వారినుండి ఇష్టం వచ్చినట్లు డబ్బులు దండుకుంటున్నారు. మిగతా 2లో

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

కొందుర్గు సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను అకస్మిక తనికిచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 19) : విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రతి రోజు నాణ్యమైన భోజనాలు సరిగ్గా సమయానికి పెడుతున్నారా.. అంటూ విద్యార్థులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడిగి తెలుసుకున్నారు. బుదవారం కొందుర్గు మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో అకస్మిక తనిఖీ చేసి నేరుగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో

### తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వమే

# మళ్ళీ కావాలని కోరుకుంటున్నారు

★రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 19): ఒక ఏడాది మూడు నెలల్లోనే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంతో అసహ్యం వేసిందని మళ్లీ భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుం టున్నారని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మిగతా 2లో



పదేండ్ల అధికారంలో ప్రజాసంక్షేమాన్ని విస్మరించి

# ట్యాంక్‌బండ్‌పై పిచ్చిమొక్కలు పీకారా...!

- తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారం చేపట్టి అన్నివర్గాలను అవస్థలకు గురిచేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం
- పదేండ్ల అధికారంలో గుర్తుకురాని పేదలు, రైతులు, నిరుద్యోగులు, మహిళలు.. నేడు అధికారం కోల్పోయాక గుర్తుకు రావడం సిగ్గుచేటు
- నిరుపేదలకు ఇందిరమ్మ ఇచ్చిన భూములు లాక్కొని వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డులు కట్టిటన ఘణత బిఆర్ఎస్ ప్రభుత్వానిది
- ఏకపక్ష విధానాలతో నియంత పాలన సాగించిన బిఆర్ఎస్‌కు రైతులు, ప్రజాసమస్యల గురించి ప్రస్తావించే కనీస అర్హత లేదు
- రైతురుణమాఫీ, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్న మూడెకరాల భూపంపిణీ మొదలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన హామిల్లో అమలుచేసినవి ప్రజలందరికి తెలుసు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలపై మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్ మండిపాటు

మాద్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారం చేపట్టి ఏక పక్ష విధానాలతో అన్నివర్గాలను అవస్థలకు గురిచేసిందని మాద్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆరోపించారు. పదేండ్ల అధికారంలో గుర్తుకురాని రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలు నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నామ్ చేయడానికి బిఆర్ఎస్ మాజీ మంత్రులైన కేటీఆర్, హరీష్‌రావులు రోజుకో కొత్త డ్రామాకు తెరలేపుతూ ప్రజలను మభ్యపెట్టజూస్తున్నా వారి మాటలు విశ్వసించేస్థితిలో తెలంగాణ ప్రజానీకం లేదని ఆయన ఉద్ఘాటించారు. ఈమేరకు బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సామాన్య, మధ్యతరగతివర్గాలతో పాటు అన్నివర్గాల ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారన్నారు. విద్యుత్ బిల్లులు, ఆర్టీసీ ఛార్జీల పెంపు మొదలు ధరణి పోర్టల్ పేరుతో భూరికార్డులు మాయం చేసి అక్రమార్కులకు అ ద్దగోలుగా ప్రజాధనాన్ని కట్టబెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. అంతేగాకుండ భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలకు గతంలో ఇందిరమ్మ ఇచ్చిన భూములను బలవంతంగా లాక్కొని కంపోస్ట్‌యార్డులు, డంపింగ్‌యార్డులు, వైకుంఠధామాలు నిర్మించింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని బికెఆర్ విమర్శించారు. అంతెందుకు రైతులందరికి చేస్తామన్న లక్ష రూపాయల రుణమాఫీని ఏకకాలంలో చేయలేక విడతలవారీగా చేపట్టడంతో రైతుల పట్టాదారు పాసుబుక్కులు బ్యాంకుల్లోనే ఉండి వారి రుణాలు తీరకపోయింది నిజమా కాదా కెటీఆర్, హరీష్‌రావులు గుర్తించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేడాదిన్నర కాకముందే ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను క్రమక్రమంగా అమలుచేస్తుంటే జీర్ణించుకోలేని కేటీఆర్, హరీష్‌రావులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేయత్నం ముమ్మరంగా సాగిస్తున్నట్లు బికెఆర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు 3ఎకరాల భూపంపిణీ చేస్తామని నమ్మబలికి పదేండ్ల పదవికాలంలో ఆ ఊసే ఎందుకు ఎత్తలేకపోయారో కేటీఆర్, హరీష్‌రావులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇండ్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్ ఇండ్లు ఇస్తామని , సొంత ఇంటిస్థలం కలిగిన పేదలకు 3లక్షల రూపాయల సహాయంతో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామని, ఇలాంటి కళ్ళబొల్లి హామిలతో కాలయాపన చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలకిచ్చిన హామిలను అమలుచేస్తూ ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్‌ను విమర్శించడం మాని వీలైతే తెలంగాణ అభివృద్ధికి సలహాలు, సూచనలు చేయాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులకు మాద్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి హితవుపలికారు.



బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలపై మాట్లాడుతున్న ఏఎమ్‌సి మాజీ చైర్మన్

# అక్కడ ధరఖాస్తులు చాలా కాస్ట్‌లీ గురూ..!




కేశంపేటలో ఆదాయ ధృవపత్రం కోసం దరఖాస్తు ఫారంకు డిస్కౌంట్ పోగా వసూలు చేసిన ధర

**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వ కార్యాలయాల ముందు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న షట్టర్‌లలో తమకు ఇష్టం వచ్చిన విధంగా దరఖాస్తు ఫారాలను విక్రయిస్తూ పేద ప్రజలను నిలువునా దోచేస్తున్నారనే బహిరంగ ఆరోపణలు కోకొల్లలు ప్రభుత్వ కార్యాలయాల ముందు షట్టర్లు అద్దెకు తీసుకుని ఓ కంప్యూటర్, జిరాక్స్ మిషన్ పెట్టుకుని వ్యాపారం ప్రారంభిస్తున్నారు. ఇందులో ఒక్కో పనికోసం ఒక్కో విధంగా డబ్బులను తీసుకుంటూ స్వయం ఉపాధి పొందడం అభినందించదగిన విషయం అయినప్పటికి తమ వద్దకు వచ్చిన వారి నుండి ఇష్టం వచ్చినట్లు డబ్బులను వసూలు చేయడం పై సర్వత్రా విమర్శలు వెల్లడవుతున్నాయి. ఈ విధంగానే నియోజకవర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి రోజు ఈ తహశీల్దార్ కార్యాలయానికి ఆదాయం, కులం, నివాసం, ఆర్‌ఓఆర్, పహణీ వంటి ధృవపత్రాల కోసం వచ్చే వారి సంఖ్య అధికంగానే ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారికి ధృవపత్రాలు కావాలంటే ముందుగా ఆ కార్యాలయంలో దరఖాస్తును సమర్పించాలి. ఈ దరఖాస్తు ఫారాల కోసం తహశీల్దార్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న వ్యాపార సముదాయాలను ఆశ్రయిస్తే అధిక ధరలకు వాటిని విక్రయిస్తున్నారనే విమర్శలున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన అమాయకులు చేసేదేమిలేక వారు చెప్పిన రొక్కాన్ని ధరఖాస్తు ఫారాల కోసం చెల్లిస్తు జేబులు ఖాళీ చేసుకుంటున్నామని వాపోతున్నారు. ధరఖాస్తు ఫారాల ధర ఎలా ఉంటుందంటే ఆదాయ ధృవపత్రాల జారీకోసం ప్రభుత్వం మీసేవ ద్వారా వసూలు చేసే అధికారిక రుసుము కంటే అధికంగా ఉంటుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి తనకు ఆదాయ ధృవపత్రం కావాలని తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లగా దరఖాస్తు కోసం కార్యాలయం ముందు ఉన్న వారిని ఆశ్ర యిస్తే ఆ దరఖాస్తు ఫారంకు వారు తీసుకునే దర అక్షరాల డెబ్బై రూపాయలు. ఇందులో పది రూపాయల కోర్టు ఫీజు స్టాంపుతో పాటు, ఒక రూపాయి స్టాంపు నాలుగు కాగితాలు అందిస్తారు. ఇక ఈ దరఖాస్తును నింపి ఇవ్వాలంటే అప్పుడు దాని దర రు. 100 కు చేరుకుంటుంది. ఇదిలా ఉండగా ఆదాయ ధృవపత్రం జారీకోసం ఈ దరఖాస్తు ఫారంను తీసుకెళ్లి మీసేవలో అందిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రు. 45 చెల్లించాల్సి ఉంటుంది. అంటే ధృవపత్రం కోసం అయ్యే ఖర్చు కంటే దరఖాస్తు ఫారంకోసం వసూలు చేస్తున్న సొమ్మే ఎక్కువ. ఈ తరహాలో చిన్న చిన్న దరఖాస్తులకు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అమాయకులను టార్గెట్‌గా చేసుకుని దోచుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే పక్క దుకాణానికి వెళ్లి అడగండి మాకన్నా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తారు.. అది చూసుకొండి మేము తీసుకునేది తక్కువే, ఇష్టం ఉంటే తీసుకొండి లేదంటే వెల్లండి అని సమాదానమివ్వడం పరిపాటిగా మారిందంటున్నారు. ధృవపత్రం కావాలంటే దరఖాస్తు పెట్టాల్సిందే ఈ పరిస్థితుల్లో చేసేదేమి లేక వారు అడిగినంత సొమ్ము చెల్లిస్తున్నారు. అమాయకుల నుండి అప్లికేషన్‌ల కోసం అదికంగా డబ్బులు వసూలు చేస్తూ ప్రభుత్వ కార్యాలయాల ముందే దుకాణాలు తెరచిన వారిపై అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పేద ప్రజలు దరఖాస్తు ఫారాల మాటున జేబులు గుల్ల చేసుకోకుండా చూసే బాధ్యత అధికారులదే. ఈ విషయంలో అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరి.

తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వమే

# మళ్ళీ కావాలని కోరుకుంటున్నారు

**మొదటిపేజీ తరువాయి...** బుధవారం నాడు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్గూడ 4వ డివిజన్ విశాఖ నగర్-1 విశాఖ నగర్ -2 ఫేస్ లలో గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో 116 కోట్లతో మిషన్ భగీరథ అర్బన్ 45 డివిజన్ లో ఏర్పాటుచేసిన పైపులైను పనులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్ అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఒక సంవత్సర కాలంలోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగిపోయారని, మళ్ళీ తెలంగాణ రాష్ట్ర సమితి పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఎల్లవేళ ఉంటుందని ప్రజలు పలుకుతున్నారన్నారు. కాంగ్రెస్ కు ఒక ఏడాదికే గుండెల్లో గుబులు మొదలైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రామిడి రామ్ రెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, ముత్యాల కృష్ణ, కాలనీ అధ్యక్షులు రామిడి సుభాష్ రెడ్డి, ఈ కార్యక్రమం నాలుగవ డివిజన్ మాజీ కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి నేతృత్వంలో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ మధురాపురి కాలనీ యువజనులు,భారీ సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెడుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని వారి భవిష్యత్తుకు చక్కని బాటలు వేస్తుందని అన్నారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా బాగా చదివి సమాజానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకరావాలని రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శికి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతల ఆశీస్సులు



మాద్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): మాద్గుల మండలం అవురుపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగా లక్ష్మీకాంత్‌రెడ్డి వివాహ వేడుకలు ఇటీవలే తుర్కయంజాల్ సమీపంలోని ఓ ఫంక్షన్‌హాల్లో ఘనంగా జరిగాయి. ఈమేరకు మంగళవారం రాత్రి హైద్రాబాద్ సాగర్‌రింగ్‌రోడ్డులోని ఈదులకంటి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్లో జరిగిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాద్గుల మాజీ జడ్పిటిసి గోరవరం ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, అవురుపల్లి మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వంగా లక్ష్మీకాంత్‌రెడ్డి దంపతులను ఆశీర్వదించినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవురుపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ బాలగోని వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు తాండ్ర సురేందర్ రెడ్డి,కసిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నట్లు వారు వివరించారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19): గుర్తుతెలియని వాహనం ఢీకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాలాల మహేశ్వర్‌రెడ్డి తండ్రి యాలాల పెద్ద వెంకట్‌రెడ్డి(60) మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని అల్లవాడ గ్రామానికి చెందిన యాలాల పెద్ద వెంకట్‌రెడ్డి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. మంగళవారం రాత్రి 7గంటల సమయంలో పొలానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డ వెంకట్‌రెడ్డిని హుటాహుటిన చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించడంతో మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి తరలి స్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కుమారుడు యాలాల మహేశ్వర్‌రెడ్డి రాజకీయాల్లో కొనసాగుతున్నాడు.

# రాష్ట్ర మంత్రులను కలిసిన... ఆర్టీఏ సభ్యులు జైపాల్ రెడ్డి



టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌ను కలిసిన నాయకులు



మంత్రి శ్రీధర్ బాబును కలిసిన దృశ్యం



ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని కలిసిన దృశ్యం.

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః మేడ్చల్ జిల్లా ఆర్టీఏ (రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ) సభ్యులుగా ఇటీవల నియమితులైన భీమిడి జైపాల్ రెడ్డి బుధవారం టీపీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిలను కలిసి అభినందనలు అందుకున్నారు. టీపీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర మంత్రులు జైపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్తు బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ లక్ష్మీనారాయణ, ధర్మకర్తలు భీమిడి సంజీవరెడ్డి, హరికృష్ణ, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కుట్టు మిషన్లకు పని కల్పించే భాధ్యత నాదే...




సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

మొదటిపేజీ తరువాయి...
మహిళలు మంచిగా బతికితే ప్రభుత్వానికి, తనకు సంతోషమని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇలాంటివి ఎవ్వరికీ ఇవ్వలేదన్నారు. ఈరోజుల్లో టైలరింగ్ కు మంచి డిమాండ్ ఉందని, మంచిగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. తను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా ఉన్నప్పుడు వికారాబాద్ నియోజకవర్గానికి టెక్స్ టైల్ పార్కు తీసుకురావాలని ప్రయత్నాలు చేశానని, భూమి కూడా సేకరించామని, మళ్ళీ ఇప్పుడు కూడా ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. ఈ ఐదేళ్లలో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ లో ఎస్సీలఅభివృద్ధి కోసం 21వేల 874 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకంలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించారని, ఇంతకు ముందు టికెట్ కొనాల్సి ఉండేదని, ఒక్కోసారి డబ్బులు లేకపోతే ప్రయాణం క్యాన్సిల్ చేసుకుంటుండేనని, ఇప్పుడు ఆ ఇబ్బంది లేదు, డైరెక్ట్ గా బస్ ఎక్కొచ్చునని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వస్తుందని, ఇంతకు ముందు 1200 ఉంటుండే ఇప్పుడు తక్కువకే వస్తుందని, ఆ పైసలు కూడా మహిళలకే మిగులుతున్నాయన్నారు. 200 యూనిట్ల లోపు కరెంటు వాడే ఇళ్ళకు బిల్లులు లేవని, నెలకు కరెంటు చార్జీలు మిగులుతున్నాయన్నారు. ఈ విధంగా ఈ మూడు పథకాలతో ఒక్కో ఇంట్లో నెలకు వెయ్యి నుండి రెండు వేలు మా అక్కా చెల్లెల్లకు ఆదా అయితున్నాయని ఆయన తెలిపారు. ఇంటికి ఇల్లాలు మహిళ, అందుకే ఇందిరమ్మ ఇళ్ళను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నారన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి కళ్యాణలక్ష్మి,



కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు అందుకున్న మహిళలతో స్పీకర్ ప్రసాద్ కుమార్.

షాదీముబారక్ ఇస్తున్నారని తెలిపారు. పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని, కానీ ఇంతకు ముందు ఉన్న ముఖ్యమంత్రి ,మీ పెద్దన్న కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేసి అప్పులపాలు చేసిందని అన్నారు. ఒక్కటి కాదు రెండు కాదు 7లక్షల కోట్ల అప్పులు చేసిందని, ఇప్పుడు నెలకు మిత్తికే 6వేల 500 కోట్లు కడ్తున్నారని తెలిపారు. ఆ అప్పు లేకపోతే రెండు నెలల మిత్తి డబ్బులతో రాష్ట్రంలో ఉన్న పేద ఆడబిడ్డల అందరికీ నెలకు 2500 రూపాయలు ఇచ్చేవాళ్ళమన్నారు. అయినా మీరు బాధపడవద్దని, ఆర్థిక పరిస్థితులు చక్కబడగానే త్వరలోనే ఈ పథకం, దీనితో పాటుగా కాలేజీలకు పోయే అమ్మాయిలకు స్కూటీ లు ఇవ్వడం, తులం బంగారం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థుడు కాబట్టి గత ప్రభుత్వం చేసిన అప్పులు కడ్తూ ఇటు మీకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాడని ఆయన తెలిపారు. అక్కా చెల్లెల్లకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మనమందరం మద్దతు తెలిపి, అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, డిసిసిబీ డైరెక్టర్ ఎన్.కిషన్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, మాజీ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి, మోమొల రాజ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు అడ్డాగా మారిన దిర్సంపల్లి




పర్మిషన్ లేని చోట ఐదు నుంచి ఏడు ట్రాక్టర్ల అక్రమ ఇసుక డంపింగ్.

మొదటిపేజీ తరువాయి... అయితే ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పనుల కోసం ఇసుక తరలింపు కోసం అనుమతులు తీసుకుని అక్కడ కొంతమేర ఇసుక పోసి నిబంధనలకు విరుద్ధంగా వేరే చోట డంప్ చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. అనుమతులు ఒకచోటకి తీసుకుని ఇసుక వేరే చోటుకు తరలించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఇసుక తరలింపు..నిబంధనలకు విరుద్ధంగా వాగు ఇసుక తరలిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇదేంటని ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తారంటూ ఆరోపిస్తున్నారు. కావున అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలుః డిప్యూటీ తాసిల్దార్ నర్సింలు**



దిర్సంపల్లి గ్రామంలో అనుమతులు ఒకచోట తీసుకొని మరొకచోటికి ఇసుక తరలించడం వాస్తవం. ఇసుక చోరీకి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

# ఎక్సైజ్ పోలీసుల దాడులు..

- నలుగురిపై కేసులు
- 160 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్): ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రంగారెడ్డి, డీపీఈవో ఆదేశాల మేరకు బుధవారం బొంరాస్‌పేట్ మండలంలోని పాలబాయి, మేడిచెట్టు, బోడబండ, బాపల్ల తండాల్లో దాడులు నిర్వహించినట్లు కొడంగల్ ఎక్సైజ్ సీఐ వెంకటేశం తెలిపారు. ఆయా తండాల్లో నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించి నలుగురిపై కేసు నమోదు చేసి 160 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అక్రమంగా నాటుసారా తయారు చేసినా, తయారీకి ఉపయోగించే వస్తువులు కలిగి ఉన్నా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కొడంగల్ ఎక్సైజ్ పరిధిలో నాటుసారా, కల్తీకల్లు, అక్రమ మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, రవాణా చేస్తున్న వ్యక్తుల గురించి 8712658751 నెంబరకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారాన్ని అందించే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. దాడుల్లో పరిగి, కొడంగల్ ఎక్సైజ్ శాఖ ఎస్సైలు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 19 (మేజర్‌న్యూస్): మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జయంతి సందర్భంగా ఆర్ఎస్ఎస్, హిందు వాహిని సభ్యులు, యువకులు గ్రామంలో ఛత్రపతి శివాజీ చిత్రపటంతో శోభయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నేటి యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగదీశ్‌సాగర్, జనార్ధన్, శ్రీనివాస్

## విహార యాత్రలో రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు




విహార యాత్రలో రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 19 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు బుధవారం విహార యాత్రకు వెళ్లారు. చిలుకూరు బాలాజీ టెంపుల్, డ్రీమ్ వ్యాలీ, శిల్పారామం తదితర ప్రదేశాలను విద్యార్థులు సందర్శించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘువేందర్‌యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమద్, పార్వతీ, కవిత, సన, సమ్రీన్, శ్రీలత, నవనీత, అపర్ణ, శ్వేత, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య

## -పూజలో పాల్గొన్న బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19)ః ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో దుర్గమ్మ, మైసమ్మ, ఈదమ్మ, నాభిశిల విగ్రహ ప్రతిష్టాపన, శ్రీలక్ష్మిఅనంతపద్మనాభస్వామి వార్షికోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....దైవచింతన అలవర్చుకుంటే మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నాలని సూచించారు. గ్రామాల్లో గ్రామదేవతలను ప్రతిష్టించడంతో గ్రామాల్లోని ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ



చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ సర్పంచులు నరహరిరెడ్డి, గోపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు విజయ్, అబ్దుల్‌గని, రాంప్రసాద్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

పూజల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు..చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో దుర్గమ్మ, మైసమ్మ, ఈదమ్మ, నాభిశిల విగ్రహ ప్రతిష్టాపన, శ్రీలక్ష్మిఅనంతపద్మనాభస్వామి వార్షికోత్సవ పూజ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, జయసింహారెడ్డి, మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ శోభాయాత్ర

**▶▶ ప్రజలకు నిస్వార్థ సేవలందించిన గొప్ప వ్యక్తి**

**▶▶ బీజేపీ నాయకులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19)ః ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో బుధవారం ఛత్రపతి శివాజీ శోభయాత్ర కన్నుల పండువగా జరిగింది. బీజేపీ నాయకులు శోభయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ.... శివాజీ మహారాజ్ 17ఏళ్ల వయస్సు మొదటి సారి యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడని తెలిపారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేశాడని, ప్రజలను కన్నబిడ్డలా చూసుకున్న గొప్ప వ్యక్తి అని తెలిపారు.సమాజహితం కోసం పనిచేసిన శివాజీ మహారాజ్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం శోభయాత్రలో ఓ యువకుడు ఛత్రపతి శివాజీ వేషధారణ, గుర్రపు స్వారీపై పలువురిని ఆకట్టుకున్నాడు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఏబీవీపీ నాయకులు, బజరంగ్‌దళ్ నాయకులు, హిందు సోదరులు ఉన్నారు.



# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు







యాచారం, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19 ): మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం చత్రపతి శివాజీ 395 జయంతి వేడుకలు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నల్లవెల్లి మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొరిగె హరికిషన్ నల్లవెల్లి జడ్పీహెచ్ఎస్ లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని, పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి, గ్రామానికి పేరు తీసుకురావాలని, భవిష్యత్ కాలంలో ఉన్నత చదువులు చదివి, ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కానమోని జంగయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మోతిలాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంబాలపల్లి రమేష్, వైస్ ప్రెసిడెంట్ దేవ్ సింగ్, గుండమల్ల వంశీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నాల జంగయ్య, సభావత్ కిషన్, ఎమ్మెస్ శ్రీశైలం, ఏ రాజు, స్టార్ యూత్ అధ్యక్షుడు జిల్లా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ పోరాటం నేటి తరానికి ఆదర్శం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19) ఛత్రపతి శివాజీ పోరాటం నేటి తరానికి ఆదర్శమని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము చెప్పారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో సూర్యవంశ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాపిశెట్టి రాము మాట్లాడుతూ భారత జాతి వీరత్వానికి శివాజీ ప్రతీకగా నిలిచారని, దేశం గర్వించే మహనీయుడు అని కొనియాడారు. ధర్మ స్థాపనకై ఆయన చేసిన పోరాటం శ్లాగనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కమ్లేకార్ సుభాష్, ఉపాధ్యక్షులుగా మల్కేడి యాదిలాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సంఘం నాయకులు సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు మల్కేడి శ్రీనివాస్, నిరంజన్, శ్రీను, రమేష్, అమర్ సేన్, శంకర్, బబ్లు, సుమన్, కుమార్, శ్రీను, శ్రీధర్, బిజెపి నాయకులు శ్రీకాంత్ సింగ్, పాతకోట శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాలక ప్రభుత్వాలతో పాటు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

**★కొత్తూర్ మున్సిపాలిటి ప్రభుత్వ పాఠశాలకు రూ20వేల సొంత నిధులతో వాటర్ ఫిల్టర్ బహుకరించిన మున్సిపల్ కౌన్సిలర్ హేమదేవేందర్ ముదిరాజ్**




కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉండి నాణ్యమైన విద్య లభిస్తుందని కొత్తూర్ మున్సిపల్ కౌన్సిలర్ హేమదేవేందర్ ముదిరాజ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాలక ప్రభుత్వాలతో పాటు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కౌన్సిలర్ కోరారు. కొత్తూర్ మున్సిపాలిటి పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రయోజనార్థం కౌన్సిలర్ హేమదేవేందర్ ముదిరాజ్ సొంత నిధులు 20వేల రూపాయలతో వాటర్ ఫిల్టర్ బహుకరించారు.ఈ మేరకు బుధవారం పాఠశాలకు చేరుకొని మండల విద్యాధికారి ఆంగోత్‌నాయక్, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో వాటర్ ఫిల్టర్‌ను కౌన్సిలర్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు త్రాగునీటి సమస్య రావద్దని ఉద్దేశంతో వాటర్ ఫిల్టర్ అయ్యే ఖర్చు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు బలప్రసాద్, రాజు , రవికుమార్, ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ శివాజీ చౌరస్తా లో మొఘల్ సామ్రాజ్యా పతనాన్ని శాసించిన మరాఠా యోధుడు హిందూ సామ్రాజ్యం నిర్మించిన భారత మత వీరపుత్రుడు పౌరుషానికి ప్రేరణ సాహసానికి స్ఫూర్తిగా నిలిచే బ్రిటిష్ పాలకులను గడగడ లాడించి కోట్లాది భారతీయులకు పోరాట తత్వాన్నికి, ధైర్యనికి నిదర్శనం అయిన మరాఠా యోధుడు, భారత దేశాన మరాఠా సామ్రాజ్యన్నీ ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భారత మాత ముద్దు బిడ్డ స్త్రీ నీ గౌరవించి, హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో రాజేంద్ర నగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గ ముఖ్య అతిథిగా పాల్గొని ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన గొప్ప నేత ఛత్రపతి శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ఆయన సిద్ధాంతాల ను లక్ష్యాలను సాధించడానికి యువకులు అందరూ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ని స్ఫూర్తిగా తీసుకుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్ పాండు యాదవ్ తలారి చిన్న శ్రీకాంత్ రెడ్డి దయానంద అమర్ సతీష్ మారుతి శివరాజ్ శంకర్ రెడ్డి రాజ్ కుమార్ సంగమేష్ సుశీల్ యాదగిరి మరి స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో భారతీయ సంస్కృతిని చాటి చెప్పాలి

**– మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19) : భారతీయులలో విప్లవాన్ని రగిలించి స్వాతంత్ర్యమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఉద్యమించేలా స్ఫూర్తి నింపిన మహనీయుడు ఛత్రపతి శివాజీ అని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని శ్రీ లక్ష్మీ నర్సింహ్మ స్వామి కాలనీలో జ్ఞానేశ్వర్, అంజనేయులు చారి, సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలలో ముఖ్య అతిధిగా కొండల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో యుద్ధంలో మెలుకవులు నేర్చుకొని గొప్ప చక్రవర్తిగా మొఘుల సామ్రాజ్యాన్ని గడగడలా డించి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడని అన్నారు. మత సామరస్యాన్ని పాటించి ప్రజలను కన్న బిడ్డల మాదిరిగా చూసుకుని భారత దేశ ఔన్నత్యాన్ని చాటిన మహనీయుడు శివాజీ అన్నారు. ధైర్యశాలి అయిన శివాజీ విరత్వం ప్రతి ఒక్కరిలో జాతీయ స్ఫూర్తి రగిలించిందని చెప్పారు. ఒకే దేశం...ఒకే చట్టం...అనే దిశగా మన అలోచనలు కొనసాగడం జాతి సమైక్యతకు అద్దం పడుతోంద న్నారు. ప్రపంచ శాంతి భారత్‌తోనే సాధ్యమని ఆనాడే ఛత్రపతి శివాజీ స్పష్టం చేశారన్నారు. ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు జాతీయ భావాన్ని కలిగి ఉండాలని, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పాటించాలని సూచించారు. నేటి యువత ఛత్రపతి శివాజీని పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకేళ్లాల ని అన్నారు. దేశం కోసం నేటి యువతరం ముం దుండాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు

**ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.**

అంగరంగ వైభవంగా ర్యాలీగా ఊరేగింపు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, ఆకిటి బాల్‌రెడ్డి, కె.ఎం.రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, జితేందర్ నాయక్, సురేష్ నాయక్, తావు నాయక్, నందు నాయక్, నల్లవెల్లి మురళి ముదిరాజ్, పాషం లక్ష్మణ్ యాదవ్, శ్రీధర్ గౌడ్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, తదితర నాయకులు, యుజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దేముల్ తహసీల్ధార్ కార్యాలయంలో

# ఆఫరేటర్ లేక నిలచిపోయిన రిజిస్ట్రేషన్‌లు...

- ఇబ్బంది పడుతున్న వివిధ గ్రామాల ప్రజలు




రిజిస్ట్రేషన్ కావడం లేదని పత్రాలను చూయిస్తున్న ప్రజలు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19):పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో రెండు రోజుల నుండి ఆఫరేటర్ లేక రిజిస్ట్రేషన్‌లు నిలచిపోయాయి.దీంతో వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మార్వో కార్యాలయంకు వచ్చి వెనుతిరిగి వెళ్లి పోతున్నారు. ఇంతకు ఆఫరేటర్ ఎప్పుడు వస్తారు కూడ సరైన సమాదానం ఇచ్చె వారు లేరని పలు గ్రామాల ప్రజలు మండి పడుతున్నారు. ఈ నెల 18న ఉదయం తాండూరు నుండి పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంకు వస్తున్న ఆఫరేటర్ ముస్తాఫా ధ్వీ చక్ర వహణంకు తాండూరు సమీపంలో కుక్కలు అడ్డగించడంతో కింద పడి గాయాలయ్యాయి. దీంతో ఆసుపత్రిలో చికిత్స పోందుతు విధులకు రావడం లేదు. ఈ నెల 18 నుండి మండలంలో ధరణి రిజిస్ట్రేషన్‌లు పూర్తిగ నిలచిపోయాయి.దీంతో రిజిస్ట్రేషన్‌కు వచ్చె వివిధ గ్రామాల ప్రజలకు పూర్తి సమాచారం లేక కార్యాలయంకు వచ్చి వెను తిరిగి వెళ్లి పోతున్నామని అంటున్నారు.. ఆఫరేటర్ ముస్తాఫా సుమారు వారం రోజుల వరకు సెలవు పెట్టి నట్లు సమాచారం. వెంటనే ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మరో ఆఫరేటరన్ ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కాగ పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారి – సిబ్బంది మధ్య కోల్డ్ వారు వల్ల కూడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. అధికారుల మధ్య సమన్వయం లేకనే మండలంలో అధికారులు ఎవరికి వారే యమున తీరే అన్న చందంగా మారిందని , భూ సమస్యలు ఎవరికి అడుగాల్లో ఏమి తెలియడం లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఆఫరేటర్‌ను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శివాజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి...

- శివాజీ మహరాజ్ గోప్ప పోరాట యోదుడు
- గాజీపూర్ మాజీ సర్పంచ్ వీరప్ప



పెద్దేముల్ మండల గాజీపూర్‌లో శివాజీ జయంతి జరుపుతున్న మాజీ సర్పంచ్ వీరప్ప.

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19):శివాజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ... శివాజీ మహరాజ్ గోప్ప పోరాట యోదుడని గాజీపూర్ సర్పంచ్ వీరప్ప అన్నారు. బుదవారం చత్రపతి శివాజ్ మహరాజ్ 395 వ జయంతి సందర్భంగా మండలంలోని గాజీపూర్, మంబాపూర్, పెద్దేముల్ , జనగాం , తట్టెపల్లి, అడ్కిచెర్ల, ఇందూరుతో పాటు పలు గ్రామాలల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో యువకులు , గ్రామ పెద్దలు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో పాటు పరమత రక్షణకు శివాజీ మహరాజ్ ఎంతో కృషి చేశారన్నారు. చత్రపతి శివాజీ వీరత్వానికి ప్రతీక నిలుస్తాడన్నారు.శివాజీ మహ గోప్ప పోరాట యోదుడని గుర్తు చేశారు.శివాజీ మహరాజ్‌ను యువత స్ఫూర్తిగ తీసుకోని ముందుకు సాగడంతో పాటు ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సంధీఫ్‌కుమార్,పెద్దేముల్ మాజీ ఉప సర్పంచ్ గోపాలకృష్ణ,ప్రసాద్, దాసరి నర్సిములు,నల్ల వెంకటరెడ్డి, ఆనంద చారీ, బోయిన నర్సిములు,బంగ్ల రఘు, నాడేపల్లి రాము, మారుతి చారీ, గోపాల్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, నారాయణ, వెంకట్, బాలప్ప,మల్లప్ప, గోపాల్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.



పెద్దేముల్ మండల కేంద్రంలో శివాజీ జయంతి జరుపుతున్న దృశ్యం .

## జగన్‌గూడలో ఘనంగా శివాజీ జయంతి

- ప్రముఖుల నివాళులు



నివాళులర్పిస్తున్న జగన్ గూడ గ్రామస్తులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః మేడ్చల్ జిల్లా మూడు చింతల పల్లి మండలం జగన్‌గూడ గ్రామంలో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా రూరల్ బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ పరాక్రమం, ధైర్యసాహసాలు ఈతరం యువతకు ప్రేరణ కలిగించాలి. ఆయన చూపిన మార్గంలో నడిచి దేశభక్తిని పెంపొందించుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, నాగరాజు గుప్త, మామిళ్ల శ్రీనివాస్, సుధాకర్ నాయక్, సాయిబాబా, నరేందర్ రెడ్డి, నర్సింలు, నాగరాజు, అనిల్ బంటి తదితరులు పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు అర్పించారు.

## పెండ్లి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ సంపత్ కుమార్

- సంపత్‌తో కలిసి పాల్గొన్న పలువురు
- వధు వరులను ఆశీర్వాదించిన డాక్టర్



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో బుధవారం నాడు తాండూరు కు చెందిన ప్రముఖ డాక్టర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఐన డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు ఇందులో భాగంగా నే తాండూరు టౌన్ లోని ఇందిరా నగర్‌లొ గల ఏ ఆర్ గార్డెన్‌లొ జరిగిన పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన లొంకా రాములు (వి ఆర్ ఓ ) కుమారుడైన బాలరాజ్ పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు నూతన వధు వరులైన బాల్ రాజ్, నీరజ లను డాక్టర్ సంపత్ కుమార్ ఆశీర్వాదించారు ఈ కార్యక్రమంలొ సీనియర్ జర్నలిస్ట్ పంజు గుల రాంచందర్, నేతలు లొంకా నర్సిములు, రాములు, వెంకట్, శ్రీనివాస్, లొంకా లాలప్ప, బక్కని విజయ్ కాంత్, తో పాటు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19)ః హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా దోమ మండల కేంద్రంలో అఖండ భారత్ ఏర్పాటు కోసం శివాజీ మహారాజ్ చేసిన పోరాటాలు ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ గ్రామ యువకులు మహేష్,గోవర్ధన్, సాయి ,హరీష్ ,శివకుమార్ ,శ్రీనివాస్, సురేష్, వెంకటయ్య ,మల్లేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మరక్షణకు పాటుపడిన మహనీయుడు చత్రపతి శివాజీ

## మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్





కందుకూరు, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19): ధర్మరక్షణకు పాటుపడిన మహనీయులు చత్రపతి శివాజీ అని మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ అన్నారు. శివాజీ 395 జయంతిని పురస్కరించుకుని బుధవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో గుమ్మడవెళ్ళిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభాకర్ పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని జరుపుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... అందరికంటే ముందు దేశం తర్వాత తల్లితండ్రులు, ఆ తర్వాత గురువు, పరమేశ్వరుడు అని చెప్పిన ఆదర్శనీయుడు అని తన గురించి కాదు దేశంకోసం ఆలోచించాలని చెప్పిన మహనీయుడన్నారు. శివాజీ భవానిమాత భక్తుడైనా తన సామ్రాజ్యంలో అన్ని మతాలను సమానంగా చూసాడని, కేవలం గుళ్ళే కాదు, మసీదులు కట్టించారని గుర్తు చేశారు. సాయంత్రం శివాజీ శోభయాత్ర ను నిర్వహించారు.

★కొత్తూరులో ప్రగతి యువజన సంఘం అధ్యక్షుడు డి.హరీష్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు పి.కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దయ్యాల శ్రీనివాస్, రాజు గౌడ్, పి.సతీష్ గౌడ్,డి.శ్రీకాంత్, శ్రీకాంత్, కె.రాకేష్ గౌడ్, కె.రాజేష్ గౌడ్, మీగడ శివప్రసాద్, హరి ప్రసాద్, సీహెచ్.రవిందర్,డి.శివకుమార్, డి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

★కందుకూరు గ్రామంలో నవభారత యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 395 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు చాక్లెట్లు పంచారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎడ్ల ఉదయ్ కుమార్,చెన్నకేశవులు, అక్ష్మణ్,లింగయ్య, నర్సింహ, కృష్ణ, రవి, ముకేష్, కొండల్, ఉపేందర్, అనిల్, సిద్దు, నరేందర్, శ్రీను, కార్తీక్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

★కందుకూరు మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డిపాల్గొని చిత్రపటానికి పూలమాలలతో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ... 17 ఎళ్ల చిరుప్రాయంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ మొగల్ సామ్రాజ్యాన్ని ఎదురించి వారి దురాగతాలకు చరమగీతం పాడి, దేశంలో మరాఠ సామ్రాజ్యాని గొప్ప వీరుడు శివాజీ అని కొనియాడారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు శివాజీ అశయాలతో నడువాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లబోలు నర్సింహరెడ్డి, జిల్లా నాయకులు కృష్ణ కుమార్, కళ్లెం సుధాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమిరెడ్డి, యువమోర్చ అధ్యక్షుడు కళ్లెం చెన్నారెడ్డి, కార్యదర్శి చిలుకల రఘునందన్, ఉపాధ్యక్షుడు సామల దయాకర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, నరేందర్ గౌడ్, ఎడ్ల రవి, మెరుగు మహేందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## బీజేఎంసీలో ఇంటి పన్నులు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరిన బీఆర్ఎస్‌పార్టీ నాయకులు హరీష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గంధంగూడ తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షులు హరీష్ గౌడ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యేను హరీష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పోరేషన్ పరిధిలో పెరిగిన పెంచిన పన్నులను తగ్గించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గంధంగూడలోని తిరుమల హిల్స్ కాలనీలో అనధికారిక నిర్మాణాల పేరుతో వేస్తున్న ట్యాక్సులను తగ్గించాలన్నారు. దీని ద్వారా ప్రభుత్వానికి అందాల్సిన ఆదాయం సైతం సమకూరడం లేదన్నారు.ఈ మేరకు అధికారులతో మాట్లడి పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కార్పోరేషన్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా సమస్యను వివరించారు. త్వరలోనే సవరించిన ట్యాక్సులను అమలు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# శౌర్యానికి ప్రతిరూపం ఛత్రపతి శివాజీ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19):అఖండ భారత సామ్రాజ్యమే లక్ష్యంగా మొగల్ చక్రవర్తులను ఎదిరించి పోరాడిన మరాఠా యోధుడు చత్రపతి శివాజీ శౌర్యానికి ప్రతిరూపమని శ్రీరామ కాలనీ బిజెపి నాయకులు షేర్ సింగ్ యోగి, గుండు నర్సింగ్ అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో గల శివాజీ విగ్రహానికి పూజలు చేసి, భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మాతృభూమిపై శివాజీకి ఉన్న మక్కువ, అయనలోని దేశభక్తి, శత్రువు ఎంతటి బలవంతులైన ఎదురించి పోరాడే ఆత్మ స్థైర్యం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, జ్యోతిబా, లక్ష్మణ్, మరాఠాలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయి : పెరుమండ్ల రమేష్



యాచారం,మేజర్ న్యూస్( ఫిబ్రవరి 19): చక్కని దేహదారుఢ్యంతో పాటు, మానసిక ఒత్తిడిని దూరం చేయడంలో క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ధర్మన్నగూడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెరుమండ్ల రమేష్ అన్నారు. మండల పరిధి లోని ధర్మన్నగూడ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 24 మంది క్రీడాకారులకు రమేష్ తన వంతు ప్రోత్సాహకంగా జెర్సీలు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... యువకులు క్రీడల్లో రాణించాలని, క్రీడలు అలవర్చుకోవడం వల్ల శరీరంతో పాటు, మనసు ఆరోగ్యంగా ఉంటుందని, మంచి ఆరోగ్యం మంచి ఆలోచనను ప్రేరేపింప చేస్తుందని మనం అభివృద్ధి చెందడంలో క్రీడలు దోహదపడుతాయని తెలిపారు. నేటి యువత చెడు మార్గం వైపు ఎక్కువగా మగ్గుచూపుతున్నారని, ఎలాంటి వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలను అందరూ ప్రోత్సహించాలని, క్రీడలు వ్యసనాలకు బానిసలు కాకుండా దోహదపడతాయని, నేటి యువకులే రేపటి భవిష్యత్ తరాల పట్టుకొమ్మలని, చదువు పై మక్కువ పెంచుకొని చదవాలని, అభివృద్ధి చెందాలని, తమ గ్రామంలో చదువుకుని మంచి ఉద్యోగం చేస్తున్న, ఉన్నత స్థాయి లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తమ గ్రామం నుంచి నూతనంగా ఎస్ఐ గా సెలెక్ట్ అయిన ఆర్ శివ, జూనియర్ అసిస్టెంట్ మండల శ్రీకాంత్, గోపాలకృష్ణ, టి10 సీఈ ఓ సుందర్, ఇజం టీవీ సీ ఈ ఓ నరేందర్, శ్రీశైలం, కానిస్టేబుల్ కృష్ణ కాంత్, బి శివ, ఏం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



చేవెళ్ల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): మహా శివరాత్రి సందర్భంగా చేవెళ్ల బాలాజీ శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు హాజరుకావాలని దేవస్థానం ధర్మకర్త దేవుని వామనాచారి బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను అప్పగించాలి

★ సూపరిండెంట్ అజీమ్‌కు వినతిపత్రం అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19) : మండల పరిధిలోని లింగంపల్లి గేటు వద్ద నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇళ్లను లబ్దిదారులకు అందజేయాలని మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షులు కంబాలపల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం లబ్దిదారులతో కలిసి మండల సూపరిండెంట్ అజీమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లింగంపల్లి గేటు వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను గ్రామసభల్లో లాటరీ పద్దతి ద్వారా అర్హులైన పేదలకు ఇళ్లను కేటాయించిందన్నారు. నేటికి లబ్దిదారులకు పంపిణీ చేయకపోవడంతో శిధిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. అర్హులైన లబ్దిదారులు ఎప్పుడు ఇస్తారోనని ఎదురుచూస్తున్నారని చెప్పారు. నేటికి ఇళ్లను పంపిణీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు శభాన,జంగమ్మ, రాణి, అండాలు, బాలమణి, శ్రీకాంత్, శంకర్, అమృత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 19): రాష్ట్రీయ స్వయం సేవక్ తుర్కయంజాల్ శాఖ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. బుధ వారం తుర్కయంజాల్ గ్రామం లోని ఛత్రపతి శివాజీ విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం శివాజీ చౌక్ వద్ద నుంచి రొక్కం సత్తిరెడ్డి గార్డెన్, రాగన్నగూడ, మన్నె గూడ, తుర్కయంజాల్ గ్రామాల మీదుగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బచ్చిగళ్ళ రమేష్, బిజెపి తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి, మాజీ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ , గోపీనాథ్ గౌడ్, బాలకృష్ణ గౌడ్, కొలన్ రవీందర్ రెడ్డి, విశాల్ గౌడ్, గుండా కృష్ణ, నిట్టు శివకుమార్, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో పల్లెలు అభివృద్ధి...

● రెగోండిలో రూ.5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్డును ప్రారంభం చేసిన కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి


పెద్దేముల్ మండల రెగోండిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19):ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతోనే పల్లెలు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నాయని, ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల రెగోండి గ్రామంలో రూ.5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ మాట ఇస్తే తప్పకుండా పని చేసే నాయకుడు మన ఎమ్మెల్యే అన్నారు. పెద్దేముల్ మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వార రూ.2కోట్ల 95లక్షల నిధులు మంజురయ్యాయని తెలియచేశారు. జిల్లాలోని వెనుక బడిన తాండూరు ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పల్లెల్లో ఉన్న సమస్యలను ఒక దాని వెంబడి ఒకటి తీర్చటం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలోని పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, తాండూరు మండలాల అభివృద్ధికి కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికే దక్కుతుంద న్నారు. ప్రతి పల్లెను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రతి గ్రామంలో లక్షల రుపాయలతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం చేయడం జరుగుతుంద న్నారు. రెగోండి గ్రామ అభివృద్ధి కోసం ధశల వారిగ నిధులు తీసుకరావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, జిల్లా యువ నాయకుడు మహిపాల్‌రెడ్డి ,సీనియర్ నాయకులు కిరణ్‌కుమార్, కోహీర్ రవిశంకర్, జనగాం విజయకుమార్,డీవై. నర్సిములు,ఎండీ మైపూస్,పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్, రెగోండి గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోనేరు మాణేయ్య,ఎండీ, మహబుబ్, దండేగళ్ల చంద్రయ్య,కూరటి భీమయ్య, ఎండీ ఖాజా పాషా, కోలుకుందె వెంకటయ్య, పుల్ల మోల్ల వెంకటయ్య, దండిగాళ్ల రత్నం, జాంగాల లింగప్ప, కోనేరు అనంతయ్యతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**శివాజీ విగ్రహ ప్రతిష్టాపనలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

కొడంగల్, ఫిబ్రవరి 19 (మేజర్‌న్యూస్): మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో శివాజీ విగ్రహ ప్రతిష్టాపనలో ఆయన పాల్గొని మాట్లాడారు. శివాజీ మహారాజ్ ఏ ఒక్క కులానికి, సంఘానికి చెందిన వ్యక్తి కాదని, ప్రతీ ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన గొప్ప రాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, విగ్రహ ధాత విజయ్, నాయకులు ఉడిమేశ్వరం మధుయాదవ్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, కోట్ల మహిపాల్, కోట్ల యాదగిరి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాహుల్ యాదవ్, అంజి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

# మేడ్చల్ జిల్లా బ్యాంకర్లకు స్పష్టమైన దిశానిర్దేశం

● విద్యా, గృహరుణాల లక్ష్యాలు పూర్తి చేయాలి
● జిల్లా అదనపు కలెక్టర్,డిసిసి చైర్మన్ డి.విజయేందర్ రెడ్డి



బ్యాంకర్లకు దిశ నిర్దేశం చేస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః
2024-25 ఆర్థిక సంవత్సర ముగింపు నాటికి విద్యా, గృహరుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్, డిసిసి చైర్మన్ డి.విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన డిసిసి, డిఎల్ ఆర్సి సమావేశంలో ఆయన అధ్యక్షత వహిస్తూ, బ్యాంకర్లు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు.

**బ్యాంకింగ్ పనితీరుపై సమీక్ష**

ఈ సమావేశంలో మూడవ త్రైమాసిక సమీక్ష నిర్వహించి, బ్యాంకుల ప్రగతి, వార్షిక ఋణ ప్రణాళిక (ఏసీపీ) అమలు, ప్రభుత్వ పథకాల అమలును సమీక్షించారు. సంక్షేమ శాఖల ద్వారా నిర్దేశించిన విద్యా మరియు గృహరుణాల లక్ష్యాలను ఈ ఆర్థిక సంవత్సరపు ముగింపులోగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు.

**2025-26 సంవత్సరానికి నాబార్డ్ పిఎల్‌పి ఆవిష్కరణ:**

రాబోయే 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నాబార్డ్ రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పిఎల్‌పి) ను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆవిష్కరించారు. జిల్లాలో భౌతిక మరియు ఆర్థిక వనరులను అంచనా వేసి, లీడ్ బ్యాంక్ వార్షిక జిల్లా క్రెడిట్ ప్రణాళిక (ఏసీపీ)ని రూపొందిస్తుందని ఆయన వివరించారు.

**మేడ్చల్ జిల్లాకు నాబార్డ్ క్రెడిట్ అంచనా (రూ.28157.15 కోట్లు):**

★ పంట ఉత్పత్తి – మార్కెటింగ్ .. రూ.469.66 కోట్లు



క్రెడిట్ ప్లాన్ కరదీపిక ను ఆవిష్కరిస్తున్న డిసిసి చైర్మన్ విజయేందర్ రెడ్డి

★ వ్యవసాయం – అనుబంధ రంగాల టర్మ్ లోన్ .. రూ.893.53 కోట్లు
★ వ్యవసాయ మౌలిక సదుపాయాలు .. రూ.246.31 కోట్లు
★ అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలు .. రూ.1383.58 కోట్లు
★ యం యస్ యం ఈ(సూక్ష్మ, చిన్న – మధ్యతరహా పరిశ్రమలు) రూ.23042.33 కోట్లు
★ విద్య, గృహ నిర్మాణం, సోషియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిన్యూవబుల్ ఎనర్జీ – రూ.2121.73 కోట్లు

100% రుణాల మంజూరు లక్ష్యంగా బ్యాంకర్లకు సూచనలు:ఈ కార్యక్రమంలో అఖిల్ పున్నా (డిడిఎం, నాబార్డ్), శివ ప్రసాద్ (ఎల్డిఎం), ఆర్బిఐ ఎజిఎం లక్ష్మీ శ్రావ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, బ్యాంక్ డిస్ట్రిక్ట్ కో- ఆర్డినేటర్లు పాల్గొన్నారు. బ్యాంకులు చురుకుగా రుణాలు మంజూరు చేసి 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని డిసిసి చైర్మన్, జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు.


సమావేశంలో పాల్గొన్న బ్యాంకర్లు, సంబంధిత అధికారులు

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం..

● డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కున అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ః సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి తెలిపారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి వెంకటయ్య కు సీఎంఆర్ఎఫ్ చెక్కు రూ. 60 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పేదల వైద్యం కోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హతగల ప్రతి కుటుంబానికి వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ , మండల యూత్ అధ్యక్షులు జంగయ్య, పార్టీ నాయకులు వెంకటయ్య గౌడ్, హరనాథ్ రెడ్డి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ


మరుగుదొడ్ల నిర్మాణానికి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ఃకుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల శివారులో కొలువైన శ్రీ పాంబండ దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం బండవేలకిచర్ల పాంబండపై ఉపాధి నిధులతో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శివరాత్రి ఉత్సవాలకు దేవాలయాన్ని ముస్తాబు చేస్తున్నామని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. దేవాలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు సమకూరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, ఎంపీడీఓ రామ కృష్ణ, దేవాలయ ఇఓ బాల నర్సయ్య, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, నాయకులు వెంకటయ్య గౌడ్, ఆనంద్, దేవాలయ పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూర్ హర్షనీయం

**ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్**



కొడంగల్, ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో శిథిలావస్థలో ఉన్న షాదీఖానా (ఉర్దూ ఘర్) నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూర్ చేయడం హర్షనీయమని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. శిథిలావస్థలో ఉన్న షాదీఖానా నూతన భవనం కోసం పలుమార్లు ఎంఐఎం ఆధ్వర్యంలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆర్థిక స్థోమత లేని పేద ముస్లింలు పెళ్లిలు, శుభ కార్యాలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి చొరవతో షాదీఖానా నిర్మాణం కోసం ఈ నెల 5న ప్రభుత్వం రూ.2 కోట్ల 50 లక్షలు మంజూర్ చేయడం జరిగిందని తెలిపారు. పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఎంఐఎం నాయకులు ఎండీ.సర్తాజ్‌హుసేన్, షేక్ రుమాన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజహర్, ఎండీ.షానవాజ్ హుసేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.

# గ్రామీణ నిరుద్యోగ యువతకు భారీ అవకాశం

- ఫిబ్రవరి 24న మూడుచింతలపల్లిలో జాబ్ మేళా
- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబ శివరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 29)ః మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా గ్రామీణ నిరుద్యోగ యువతకు శుభవార్త... ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తేవడం కోసం ఫిబ్రవరి 24, 2025న మూడుచింతలపల్లిలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈజీఎమ్మెమ్ సహకారంతో ఈ మేళా జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబ శివరావు తెలిపారు.తేది 24-02-2025సమయం ఉదయం 10:30 గంటలకుస్థలం గ్రామ పంచాయతీ కార్యాలయం, మూడుచింతలపల్లిఈ జాబ్ మేళాలో ప్రముఖ ప్రైవేట్ కంపెనీలు పాల్గొని వివిధ ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. అపోలో ఫార్మసీ – ఫార్మసిస్ట్, ట్రెయినీ ఫార్మసిస్ట్, అసిస్టెంట్, రిటైల్ ట్రెయినీ అసోసియేట్. నవత రోడ్ ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ – క్లర్క్,



వేర్‌హౌస్ సూపర్ వైజర్, మెకానిక్. జియో టెక్నాలజీస్ – జియో ఫైబర్ అసోసియేట్స్. జి4 సెక్యూరిటీ – సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్. నిర్మాణ్ ట్రైనింగ్ – ప్లేస్‌మెంట్ – డాటా ఎంట్రీ, బీపీఓ, ఐటీ ఉద్యోగాలు. త్రెడ్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ – టెలిమార్కెటింగ్, కస్టమర్ ఎగ్జిక్యూటివ్, బిజినెస్ డెవలప్‌మెంట్.

అభ్యర్థుల అర్హతలుఃవిద్యార్హత 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఎంబీఏవయస్సు 18-30 సంవత్సరాలులింగ భేదం లేదు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. పూర్తి వివరాల కోసం ఫో.నం. 6281739511 జిల్లా జాబ్ మేనేజర్ ను సంప్రదించగలరు అని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశానుసారం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబ శివరావు సూచించారు.

# పాత సీసాలు.. కొత్త ధరలు

**పాత మద్యం బాటిళ్లపైనే కొత్త ధరల వసూలు..**



వైన్స్ షాపు వద్ద మద్యం కొనుగోలు చేస్తున్న మద్యం ప్రియులు

మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19) : మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న వైన్స్‌లలో పాత మద్యం బాటిళ్లపైనే నూతన ధరలను వసూలు చేస్తున్నారు. మద్యం ప్రియుల వద్ద ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. పాత మందు బాటిళ్లపై కొత్త ధరల రేట్లు లేకుండానే.. పెరిగిన ధరలను మందుప్రియుల నుంచి వసూలు చేస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతోనే వైన్స్ వ్యాపారస్తులు ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

★ **పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు..**

మద్యం దుకాణాలల్లో అక్రమాలు జరగకుండా చూడాల్సిన ఎక్సైజ్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సీసాలపై పాత ధరలు ఉన్నప్పటికీ వైన్స్ వ్యాపారస్తులు మాత్రం మద్యం ప్రియుల నుంచి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక ధరలు వసూలు చేస్తున్న వైన్స్ వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




పాత రేటుతో ఉన్న బీర్ బాటిళ్లు

# కొందుర్గులో ద్వజస్తంభ ప్రతిష్టాపన చేసిన ఎంపి డికే అరుణ

కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 19 ) : ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలి ఆద్యాత్మిక చింతనతోనే మాపసిక ప్రశాంతత పెంపొందుతుందని పార్లమెంటు సభ్యురాలు డికే అరుణ అన్నారు. కొందుర్గు మండల కేంద్రం శివాలయం ప్రాంగణంలో శ్రీఆంజనేయ స్వామి నూతన ద్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డికే అరుణ ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ... అందరూ దైవ మార్గంలోమెలగాలని ఆద్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని దైవానుగ్రహం పొందుతారని పేర్కోన్నారు. మానవసేవే మాదవసేవ అన్నట్లుగా ప్రజలందరు ఒకరికి ఒకరు సహకరించాలని మానవత్వంతో కలిసిమెలసి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు దైవ చింతన అలవరుచుకోవాలని తెలిపారు. నైతిక విలువలతో దేశ అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ కమిటి చైర్మన్ కందుకముల లక్ష్మయ్యగౌడ్, బిజేపి మండల పార్టీ అధ్యక్షులు చిట్టేం లక్ష్మీకాంత్‌రెడ్డి, మోహన్‌సింగ్, బోయ అశోక్, అత్తాపురం మహేందర్‌రెడ్డి, ప్రభులింగం, సురేష్, కాటంరాజుగౌడ్.



ద్వజస్తంభ పూజ కార్యక్రమంలో పాల్గోన్నా ఎంపి అరుణ

సత్యనారాయణరెడ్డి, యాదయ్య, చెన్నయ్య, శ్రీనివాస్,రవి, గడ్డమీది రవి, రఘునాథ్‌రెడ్డి, లక్ష్మయ్య,శివ రాములుగౌడ్, తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- భారీ ర్యాలీ నిర్వహించిన మరాఠాలు
- పర్యవేక్షించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19):జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో మరాఠాలు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శ్రీరామ కాలనీలో మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శాంత్ కుమార్ ఆధ్వర్యంలో మరాఠాలతో కలిసి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహనికి పూజలు చేసి, శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఊరేగింపుతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పోలీస్ బందోబస్తును రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి పర్యవేక్షించారు. అనంతరం కమిషనర్ సుధీర్ బాబును మరాఠాలు సన్మానించి, చత్రపతి శివాజీ మెమొంటోను అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, మరాఠాలు, తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19)ః వికారాబాద్ పట్టణ పరిధి దన్నారంలోని డిఎఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వర్గీయ గడ్డం శైలజ స్మారక క్రికెట్ టోర్నమెంట్-2025 విజేతలకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తన సతీమణి స్వర్గీయ గడ్డం శైలజ మీద అభిమానంతో క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి, నాయకులు సతీష్ రెడ్డి, కిషన్ నాయక్, రామచంద్రారెడ్డి, మల్లేశ్, నిర్వాహకులు ఉస్మాన్, ముజమిల్, నాయకులు, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కుంభ మేళాలో పుణ్య స్నానం ఆచరించిన చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి..



కుంభమేళలో స్నానం చేస్తున్న ఎంపి కొండా.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19)ఃబుధవారం ఉదయం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు బిజెపి పార్లమెంటరీ పార్టీ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రయాగ్ రాజ్ లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగుతున్న 144 సంవత్సరాలకు ఒక్క సారి వచ్చే పుష్కరాలలో పాల్గొని పుణ్య స్నానం ఆచరించారు.ఇప్పటికి మహాకుంభ మేళలో దాదాపుగా 50 కోట్ల మంది హిందువులు పాల్గొన్నారని అన్నారు.ఆధ్యాత్మిక మరియు సనాతన ధర్మం కాపాడడం కొరకు భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి ఎంపి కొండా కోరుకొన్నారు.

## కోకట్ వాగు ఇసుక ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి కె.నారాయణ రెడ్డి



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19)ః యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొకట్ వాగు పరిసరాలలో గల ఇసుక రిచ్ పాయింట్‌లను జిల్లా ఎస్పి కె.నారాయణ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక రవాణాకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలన్నారు. అక్రమంగా ఎవరైనా ఇసుక ఇసుకను తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీతో పాటు తాండూర్ డీఎస్పి బాలకృష్ణ రెడ్డి, యాలాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరి తదితరులు ఉన్నారు.

# వైభవంగా ఆంజనేయస్వామి, ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన

### ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు. ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సోమనుగుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో ఆంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట విగ్రహ ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి, ఆంజనేయస్వామి జ్ఞాపికను బహుకరించారు. పాఠశాలకు అదనపు గదులు, రామాలయం వరకు సిసి రోడ్డు వాటర్ పైపులైను వేయించాలని గ్రామస్తులు కోరగా కచ్చితంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆయన మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు. పూడూర్ మండలాన్ని నియోజకవర్గంలోనే అగ్రగామిగా నిలుపుతానని అన్నారు. యువత సన్మార్గంలో నడవాలని, భజనలు భక్తి భావం అలవర్చుకోవాలని సూచించారు భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

అనంతరం యువజన సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ సంధ్య


విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

భాస్కర్ రెడ్డికి ఆలయ నిర్మాణం జూలో కీలక పాత్ర పోషించినందుకు గాను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంధ్య భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిరిదేవి శివారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాసరెడ్డి, పెంటయ్య, గ్రామ పెద్దలు సుభాన్ రెడ్డి, నవాజ్ రెడ్డి, రఘురాం రెడ్డి, విశ్వనాథం, వెంకటయ్య, యువజన సంఘాల సభ్యులు వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో ధూమ్-ధాంగా సాగిన అన్నదాన కార్యక్రమం

### ● దాత శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం ● నాలుగు రోజుల పాటు సాగనున్న అన్నదానం


అన్నదానం చేస్తున్న శంకర్ యాదవ్.

తాండూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19):
వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన రియలెస్టేట్ వ్యాపారి శ్రీ సాయిపుత్ర హోమ్స్ డెవలపర్స్ ఆదినేత ఐన శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం నుండి మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం లో అన్నదాన కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు. ఈ అన్నదాన కార్యక్రమం నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. శంకర్ యాదవ్ పెద్ద ఎత్తున తన మిత్రబృందం తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తన మిత్రులైన సీనియర్ జర్నలిస్ట్ తాండూరుకు చెందిన వేణుగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్, బంటు మల్లప్ప,రాములు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. మునుముందు కూడా ఈ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తానని ఆయన వెల్లడించారు.

# తాండూరులో ఘనంగా శివాజీ జయంతి

### ● వేడుకల్లో పాల్గొన్న మనోహర్ రెడ్డి





తాండూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): తాండూర్ పట్టణంలో బుధవారం నాడు శివాజీ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యనం నుంచి రాత్రి వరకు ఈ జయంతి వేడుకలను ఘనంగా చేపట్టారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి,బజరంగ్ దళ్,హిందూ వాహిని ఆధ్వర్యంలో ఈ వేడుకలను సాగించారు. పట్టణంలోని ప్రధాన విధుల గుండా శివాజీని ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... యువతకు శివాజీ ఆదర్శం అని ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడుచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిడనపార్టీలకు చెందిన నేతలైన డాక్టర్ సంపత్ కుమార్, నర్సింహులు, ప్రభాకర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, రాము,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎంపీడీవో, ఆలయ కమిటీ చైర్మన్


ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ శివారులో వెలిసి ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని జరిగే ఉత్సవాల ఏర్పాట్లను బుధవారం కుల్కచర్ల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రికి వచ్చే భక్తులకు శివ స్వాములకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బాల నర్సయ్య, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ ఆలయ పూజారులు పాండు,కమిటీ సభ్యులు నర్సింలు,ఆంజనేయులు ,కర్రే నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): చత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కంకల్, అంగడి చిట్టంపల్లి సోమన్గుర్తి కడుమూరు తదితర గ్రామాలలో శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగ పలువురు మాట్లాడుతూ... ధైర్యానికి ధీరత్వానికి మారుపేరు శివాజీ అని కొనియాడారు. దేశభక్తి ధర్మరక్షణ సంస్కృతికి శివాజీ స్ఫూర్తి అని అన్నారు. సమాజ హితం కోసం పనిచేసిన శివాజీని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# టోల్‌ఫ్రీ నంబర్ - 040-21111111 ద్వారా సమగ్ర సర్వేలో చేరండి

### ● ప్రభుత్వ ప్రయోజనాలు వినియోగించుకోండి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19):
బి.సి. కమిషన్ ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అవగాహన కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా, బి.సి. కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి రంగు బోడుప్పల్ మునిసిపల్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి రీ సర్వే ప్రాధాన్యతను వివరించారు.పిర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్‌లో జరిగిన సమావేశంలో, ఇప్పటివరకు కుల గణన జరగని కుటుంబాలు తప్పక తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజలందరూ టోల్‌ఫ్రీ నంబర్ 040-21111111 ద్వారా లేదా ఆన్‌లైన్‌లో తమ వివరాలను సమర్పించి రీ సర్వేలో భాగమవ్వాలని కోరారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సేవలు పొందే అవకాశం అందరికీ లభించేలా ప్రజలు తప్పక పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మునిసిపల్ కమిషనర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి టి. ఝాన్సీ రాణి, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి. రాజేశ్వర్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): అనుమానాస్పద ఆస్పద స్థితిలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న మృతదేహం లభ్యం అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కంకల్ -పెద్ద ఉమెంత గ్రామాల మధ్య బీహార్‌కు చెందిన వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మరణించినట్లు తెలిపారు. ఘటన స్థలంలో ఆధార్ కార్డు ఆధారంగా బీహార్ రాష్ట్రానికి చెందిన ఛోటు మంజిగా గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది ఇతని ఎవరైనా గుర్తిస్తే చన్గోముల్ పోలీస్ స్టేషన్కు ఫోన్ 7780343560,9885032873 సమాచారం ఇవ్వాలని ఏఎస్ఐ సత్తయ్య తెలిపారు.

## ఆమనగల్లు ఏడిఏగా శోభారాణి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19)ఆమనగల్లు నూతన వ్యవసాయ సహాయ సంచాలకులుగా కే. శోభారాణి నియమితులయ్యారు. గతంలో ఇక్కడ ఏ డి ఏ గా విధులు నిర్వహిస్తున్న ఆదిలక్ష్మి బదిలీపై రాజేంద్రనగర్ ఎఫ్ టి సి కి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో హాకా సంస్థ లో విధులు నిర్వహిస్తున్న శోభారాణి బదిలీపై ఆమనగల్లు కు వచ్చారు. బదిలీపై వచ్చిన ఆమె బుధవారం ఏడిఏ గా బాధ్యతను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెను మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఏ ఈ ఓ లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

### –ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 19): నేటి యువత ఛత్రపతి శివాజీ దైర్య సహసాలను ఆదర్శంగా తీసుకోవాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఛత్రపతి శివాజీ మహారాజ్ హైందవ జాగృతికి, భారతీయుల హిందూ సంరక్షణకు ఎంతో కృషి చేశారన్నారు. అనేక యుద్ధాలు చేసి హిందూ సామ్రాట్‌గా పేరు తెచ్చుకున్నారని, మహావీరుడు ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. హిందూ సంస్కృతి హైందవ ధర్మరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకు ఛత్రపతి శివాజీ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన పోరాట స్ఫూర్తిని యువతీ,యువకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కులమతాలకతీతంగా శివాజీ మహారాజ్ సిద్ధంతాన్ని, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో శివాజీ యువసేన సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఛత్రపతి శివాజీకి నివాళులర్పించిన మాజీ కౌన్సిలర్లు ఆదిత్యరెడ్డి, అమరేందర్‌రెడ్డిలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19) : ఛత్రపతి శివాజీ మహారాజ్ నేటి తరానికి ఆదర్శమని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్‌లు ఆదిత్యరెడ్డి, అమరేందర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశ రక్షణకు, ధర్మ రక్షణకు ఛత్రపతి శివాజీ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వీరోచతి పోరాటం చేశారని గుర్తు చేశారు. ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలను చేర్చి నేటి విద్యార్థులకు ఆయన రాజనీతి ధర్మరక్షణ గురించి తె లియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, ఖానాపూర్ గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జీవితం యువతకు ఆదర్శం

★ఆర్కపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

★ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కాస పర్వతాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19):ఛత్రపతి శివాజీ జీవితం యువతకు ఆదర్శప్రాయమని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్, మాడ్గుల మండల బిజెపి మాజీ ఉపాధ్యక్షులు కాస పర్వతాలు కురుమ అన్నారు. దేశభక్తి, దైర్యసాహసాలకు ప్రతీక అయిన శివాజీని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని వారు కోరారు. మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను హిందుసంఘాల నాయకులు, స్థానిక యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్, మండల మాజీ ఉపాధ్యక్షులు కాస పర్వతాలు కురుమ, బూత్‌కమిటి అధ్యక్షులు యాచారం రాములుగౌడ్, స్థానిక హిందూ సంఘాల నాయకులు, మాజీ వార్డుసభ్యులు పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శివాజీ వీరోచిత జీవిత చరిత్రను దండు శ్రీనివాస్‌గౌడ్, కాస పర్వతాలు కురుమలు వివరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ జయంతి ఉత్సవాల నిర్వహకులు రామదాసు, గిరి, రామకృష్ణ,తో పాటు మాజీ సర్పంచ్ దండు వెంకటయ్యగౌడ్, మాజీ వార్డు సభ్యులు తోలు ప్రసాద్, హిందూసంఘాల నాయకులు దుర్గా రామ్, లక్ష్మణచారీ, ఏర్పుల సైదులు, యాదయ్య, రవి, వెంకటయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తబ్రాహ్మణపల్లి లూర్ధుమాత చర్చి ఫాదర్‌కు ప్రముఖుల శుభాకాంక్షలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి లూర్ధుమాత చర్చి ఫాదర్‌గా సేవలు అందిస్తున్న అల్లం ఆరోగ్యరెడ్డి 25యేండ్ల కాలం పూర్తికావడం పట్ల బుధవారం ఆయనకు క్యాథలిక్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు బాల్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిపి దుగ్గింపూడి మర్రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డిలతో పాటు పలువురు నాయకులు చర్చీ ఫాదర్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మర్రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డిలు మాట్లాడుతూ అల్లం ఆరోగ్యరెడ్డి హాయంలో కొత్తబ్రాహ్మణపల్లి లూర్ధుమాత చర్చి అన్నివిధాలుగా అభివృద్ధి చెందడం జరుగుతున్నట్లు చెప్పారు. ఆయన ప్రత్యేక చొరవతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఉన్నత స్థానంలో కొత్త బ్రాహ్మణపల్లి లూర్ధుమాత చర్చి ఉన్నట్లు వారు పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధికి ఫాదర్ ఆరోగ్యరెడ్డికి తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మ చిన్నపురెడ్డి, దత్తంరెడ్డి, బొమ్మ నాగయ్య, లూర్ధురెడ్డి, లూర్ధునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ..!

★నేదునూరులో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 19): విద్యార్థులు ఉపాధ్యాయులు మారి పాఠాలు బోధించారు. బుధవారం మండలంలోని నేదునూరు ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా హేమలత, కలెక్టర్‌గా కార్తీక్,డీఈవో చరణ్ తేజ్,సూపరిండెంట్‌గా శివ, ఇతర విద్యార్థులు విషయ బోధకులుగా వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల హె చ్ఎం శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది, ఉపాధ్యాయుడు ఒక పాఠాన్ని ఎంతో శ్రమించి ప్రణాళికలు,బోదన సామాగ్రి, పాఠ్యప్రణాళికలు సిద్ధం చేసకునుని పాఠాలు బోధిస్తారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న కష్టసుఖాలు తెలుసుకోవడానికి స్వయం పాలన దినోత్సవమని అన్నారు. విద్యార్థులు కష్టపడి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విని భావిభారత పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో కన్వీనర్ గ్లోరీ, ఉపాధ్యాయులు సురేష్, కృష్ణ, వెంకటేష్,కరుణాకర్, శ్రీవాణి, కౌసల్య, డాక్టర్ ఎండి బషీర్, విదార్థి ఉపాధ్యాయులు హరిత, వైష్ణవి, భవన్, ధనుష్, కృతిక్, పీడిలు శివమణి, తేజ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం

★నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( పిబ్రవరి 19): తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మహేశ్వరం నియోజకవర్గం సామ మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం కార్యదర్శి నియమితులైన మహేందర్‌రెడ్డికి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్వాన్ శ్రీనివాస్ రెడ్డి, తీగల రాఘవేందర్‌రెడ్డి,కార్వాన్ శ్రీకాంత్‌రెడ్డిలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైనదని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనదని మహేందర్‌రెడ్డి అన్నారు.

## సమగ్ర సర్వే చేసిన ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

★ఎంపీడీవో సరితకు టీఎస్ యుటీఎఫ్ నాయకులు వినతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 19): గత సంవత్సరం 2024 నవంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులుకు అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఎంపీడీవో సరితకు టీఎస్ యుటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.రవి, డాక్టర్, జె.బుగ్గరాములు, నాయకులు వినతి పత్రం అందజేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి 2025 క్యాలెండర్, ఫెడరేషన్ డైరీలను అందించారు. ఈసందర్భంగా వారు కోరుతూ.. సర్వే జనరల్ హాలీడేస్‌లలో కూడా ఉపాధ్యాయులు పనిచేసినందుకు ప్రభుత్వం సీసీఎల్‌లను మంజూరి చేసిం దన్నారు. అట్టి సీసీఎల్‌ను పొందడానికి సర్వేలో పాల్గొని ఉపాధ్యాయులకు అటెం డెన్స్ పర్టిఫికెట్లు ఇవ్వాలని ఎంపీడీవోను కోరడం జరిగిందన్నారు. ఇందుకు ఎంపీ డీవో సానుకూలంగా స్పందించి త్వరలో అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలి పారు. కార్యక్రమంలో నాయకులు బుక్యా నాయక్, వి.మహేష్, బి.జైపాల్‌లు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన పుష్ప భాయ్ సాహు ఉభయ్ రామ్ సాహు(ఓక్లహోమా) ఒక నెల క్రితం చత్తీస్ ఘర్ రాష్ట్రం నుంచి ఆమె, తన భర్త, పెద్ద కుమార్తె ఉమేశ్వరి సాహూ(17 ఓక్లహోమా)తో కలిసి మహేశ్వరం మండలం, మంఖల్ గ్రామానికి వచ్చి ద్వారకామయి వెంచర్లో పనిచేస్తున్నారు. ఈనెల 18న పుష్ప భాయ్ సాహు ఉభయ్ రామ్ సాహూ, ఆమె భర్త పనికి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి తిరిగి వచ్చారు. ఆ సమయంలో తన కూతురు ఉమేశ్వరి సాహూ ఇంట్లో కనిపించలేదు. దీంతో తన కూతురు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో గల బంధువుల వద్ద వెతికిన ఆచూకీలభ్యం కాలేదు. తన కూతురు హిందీ, ఇంగ్లీష్ భాష మాత్రమే మాట్లాడుతుందని, కొన్ని రోజుల క్రితం తన కుమార్తె తన భర్త మొబైల్ నెంబర్ నుండి, గుర్తు తెలియని వ్యక్తికి ఫోన్ చేసిందని, అతనే తన కూతుర్ని తీసుకెళ్లి ఉండవచ్చని పుష్ప బాయి సాహు ఉభాయ్ రామ్ సాహు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# యువత ఛత్రపతి శివాజీ అడుగుజాడలో నడవాలి

● తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): యువత ఛత్రపతి శివాజీని అడుగుజాడలో నడుస్తూ ముందుకు సాగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శివాజీ మహరాజ్ 395వ జయంతిని పురస్కరించుకుని బుధవారం తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మాజీ సర్పంచ్ విజయలక్ష్మీపండరి, బీఆర్ఎస్ నాయకులు రావులపల్లి చంద్రశేఖరౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడారు. నేటి యువత పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరారు. గ్రామ యువకులు ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తుల కోరిక మేరకు అన్ని విధాల ముందుంటామన్నారు. బీసీలను గుర్తించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే ప్రారంభి 0చిందని, ఇంకా ఎవరైనా మిగిలిన వారు ఉంటే ఇప్పటికీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.700కోట్ల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఉపాధ్యక్షుడు ఎస్.రవీందరౌడ్, ఏఎంసీ చైర్మన్ బాలిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు మురళిగౌడ్, రాజుగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్



నాయకులు రావుల చంద్రశేఖరౌడ్, కాంగ్రెస్ నాయకులు జెర్నె నాగ ప్ప, రాందాస్, విజయలక్ష్మి పండరి, బోయిని నర్సింహులు, రవి సింధే, రఘునాథెడ్డి, వడ్ల మల్లేశం, గంజి రాములు, యూత్ ప్రెసిడెంట్ సుధాకర్,శంషుద్దీన్, షేక్ హసన్ పటేల్, ఆర్ సి గౌడ్, రఘునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి పండరి, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ లు మురళి గౌడ్,రాజు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, రానీచంద్ర రెడ్డి, రాసనం మల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జెర్నప్ప, ఉదయ భాస్కర్ రెడ్డి, అజ్మత్ అలీ, హరీశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మల్కాపూర్ గని సొసైటీ డైరెక్టర్ పండరి,రాందాస్, నర్సిములు, కిష్టప్ప,రవిసిందే, గోపాల్, శివాజీ యువజన సంఘం అధ్యక్షులు మహేష్ కుమార్,ఉపాధ్యక్షులు సభ్యులు,చిరంజీవి, ప్రశాంత్ గౌడ్,కాశినాథ్, పాల్గొన్నారు.



# యువత శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి : కౌకుట్ల చంద్రారెడ్డి


శివాజీ మహరాజ్‌కు నివాళులు అర్పిస్తున్న బీజేపీ శ్రేణులు

కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 19):హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో సాయి సంజీవిని కాలనీలో బుధవారం శివాజీ విగ్రహం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ,"మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహాయోధుడు శివాజీ మహారాజ్. అఖండ భారతావనిలో కాషాయ ధ్వజాన్ని ఎగురవేసిన వీరుని జీవితం మనకు ఆదర్శం. నేటి యువత ఆయన స్ఫూర్తితో హైందవ సమాజాన్ని రక్షించే బాధ్యత తీసుకోవాలి" అని సూచించారు.అలాగే, శివాజీ పాలనా సంస్కరణలు, సమయపాలన, దైవభక్తి, పోరాట పటిమ గురించి ప్రస్తావిస్తూ,"శివాజీ జీవితం మన కార్యకర్తలకు మార్గదర్శకం కావాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, బీజేపీ జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ, బొమ్మిడి బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బుద్దవరం లక్ష్మి, మాజీ మున్సిపల్ అధ్యక్షులు బుద్దవరం వేణుగోపాల్, సీనియర్ నాయకులు నక్క కిషోర్ గౌడ్, మామిడి జంగారెడ్డి, రవీందర్ రెడ్డి, అల్లూరి శ్రీనివాసరాజు, సూర్య శేఖర్ రెడ్డి, నిత్యానందం, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వరరావు, మాధవరావు, జూపల్లి నరేష్, రాకేష్ గౌడ్, సురేందర్ రెడ్డి, మల్లేష్, మధు గౌడ్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): మోమిన్ పేట మండల పరిధిలోని పాటు మండల పరిధిలోని చక్రం పల్లి గ్రామాంలో చత్రపతి శివాజీ 395 జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించిన గొప్ప యోధుడు అని అన్నారు ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో బి బాలిరెడ్డి, ఎం బాలరాజ్ గౌడ్, కబీర్ రెడ్డి, ఏ నరేష్ గౌడ్, బి బ్రహ్మానందరెడ్డి, తేజ గౌడు, అగ మయ్య, అనంతయ్య, జి నగేష్, టి శ్రీనివాస్, కే నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిర్ముడితో శ్రీశైలం పాదయాత్రగా బయలుదేరిన విఠలాపూర్ శివ స్వాములు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): చౌడాపూర్ మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామం నుండి మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలంకు విఠలాపూర్ గ్రామ శివ స్వాములు పాదయాత్రగా బయలుదేరడం జరిగింది.శివ మాలధరణ మండల దీక్షలు,అర్ధ మండల దీక్షలు చేపట్టిన విఠలాపూర్ శివ స్వాములు బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ కమ్మరి భూపాల్ చారి గురుస్వామి సమక్షంలో జ్యోతిర్ముడి కట్టుకొని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కొలువుదిరిన శ్రీశైల మహా పుణ్యక్షేత్రమైన దేవస్థానానికి కాలినడకన బయలుదేరారు.శివ పూజ అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివ స్వాములు,గ్రామ పెద్దలు, భక్తులు, యూవజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలి

● తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి


రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): తాండూరు మండల పరిధిలోని సిరిగిరి పేట్ మార్గంలోని సిరిగిరిపేట్ బస్ స్టాప్ నుంచి గ్రామం వరకు చేపట్టే రోడ్డు పనులు నాణ్యతతో ఉండేలా చర్యలు చేపట్టాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యానిమనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సిరిగిరిపేట్ గ్రామ శివారులోని బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్న విషయాన్ని తెలుసుకుని పరిశీలించారు. అక్కడే ఉన్న డీఈ నా గభూషణంను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో మాత్రం నాణ్యత లోపించరాదని, కొన్ని కాలాలపాటు ప్రజలు తిరిగే రహదారి అని - అక్కడే ఉండి, ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈయనతో పాటు డీసీసీబీ చైర్మన్ రవిగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్ సాయిపూర్ నరసింహులు , కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, రాసిన మల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్, ఉదయ్ భాస్కర్,ఉన్నారు.

## కోట్‌బాస్ పల్లి గ్రామంలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి

● టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): చత్రపతి శివాజీ మహారాజ్ 395వ ఉత్సవాలు తాండూరు మండలం లో వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా కోటా బాస్ పల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరి పెట్ వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి చత్రపతి శివాజీ హమారా హై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నాగార్జున, పిఎసిఎస్సి డైరెక్టర్ సురేందర్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మొగులప్ప, క్షేత్రపతి శివాజీ యువజన సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మంజూరు చేసిన నిధులతోనే అభివృద్ధి

● కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు ● టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరిపేట వీరేందర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19): తాండూర్ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న ప్పుడు మంజూరు చేసిన నిధులే అని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరిపేట వీరేందర్ రెడ్డి అన్నారు. అప్పుడు టెండర్ దశలో ఎలక్షన్ కోడ్ ఉన్నందుకు జరగలేదన్నారు. బెల్కటూర్ వంతెనకానీ, సిరిగిరిపేట రోడ్ గాని వీరడపల్లి రోడ్ గాని అన్ని గత ప్రభుత్వములో మొదలు పెట్టిన పనులే కాబట్టి పేదల పట్ల మరియు ఇచ్చిన వాగ్దానలు నెరవేరుచుటకు కృషి చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నానని చెయ్యనియెడల మండలాల్లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

# మాడ్గుల నూతన సి.ఐ కి కాంగ్రెస్, ఎల్‌హెచ్‌పిఎస్ నేతల సత్కారం





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): మాడ్గుల మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటివలే బాధ్యతలు చేపట్టిన టి. వేణుగోపాల్‌రావును బుధవారం లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్, జిల్లా అధ్యక్షులు నేనావత్ రాజునాయక్‌లు స్థానిక గిరిజన సంఘాల నాయకులతో కలిసి సత్కరించారు. అదేవిధంగా మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య, కాంగ్రెస్‌నాయకులు జెల్ల కొండల్‌గౌడ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈమేరకు కాంగ్రెస్ నాయకులు, లంబాడహక్కుల పోరాటసమితి నేతలు వేరువేరుగా సి.ఐ వేణుగోపాల్‌రావును కలిసి శాలువాలతో సత్కరించి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. సి.ఐ ని సత్కరించిన వారిలో ఆయా సంఘాలు, పార్టీల నాయకులు రాజునాయక్ తదితరులు ఉన్నారు.

# పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవకే అంకితం

★ పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సాయం అందజేత

★ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19) : పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవకే నా జీవితం అంకితమని మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండలంలోని బండలేమూర్ గ్రామానికి చెందిన ఆంగోత్ శ్రీను సంతోష దంపతుల కుమార్తె పూజ వివాహానికి మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నానని చెప్పారు. తమ కూతురు వివాహానికి ఆర్థిక సాయం చేసినందుకు దంపతులు మంగ శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ముత్యాల ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్, మాజీ డైరెక్టర్ లొంగరి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# రక్తదానం మహాదానం..... రక్తదానం చేయండి మరో ప్రాణం నిలపండి

★ మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 19): రక్తదానం మహాదానం అని రక్త దానం చేసి మరో ప్రాణానికి ప్రాణం పోయాలని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ వినాయక హిల్స్ కాలనీలో చత్రపతి శివాజీ మహారాజు జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు శివారెడ్డి, సెక్టర్2 బీజేపీ అధ్యక్షుడు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో మిత్ర బ్లడ్ బ్యాంక్ వారి సారధ్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు హాజరయ్యారు. ముందుగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... హిందూ బంధువులు అందరికీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శివాజీ మహారాజ్ జయంతి నాడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన శివారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. మిత్రా బ్లడ్ బ్యాంక్ వారిని అభినందించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి వారిని కాపాడడంలో రక్తదాతలు ప్రాణదాతలు నిలుస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మహేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, విజయ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రమేష్ యాదవ్, మనోజ్, మహేష్ గౌడ్, రోహన్, మహేష్, అభిషేక్, కార్యకర్తలు అభిమానులు యువకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లో చేరిన గోవిందాయపల్లి యువకులు

★బిఆర్‌ఎస్‌లో చేరినవారికి కాండువాలు కప్పి స్వాగతించిన మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 19): కడ్తాల్ మండలం గోవిందాయపల్లితాండ గ్రామపంచాయతిలోని కాంగ్రెస్‌కు చెందిన పలువురు యువకులు బుధవారం కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి సభ్యులు, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డిల సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి ఆయన బిఆర్‌ఎస్ కాండువాలు కప్పి సాధరంగా స్వాగతించారు. దశరథ్ నాయక్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరినవారిలో ఽగోవిందాయపల్లి తాండకు చెందిన కేతావత్ గణేష్, పాత్లావత్ జైపాల్, కెతావత్ గోపాల్, సభావత్ మునిందర్, సభావాత్ దశరథ్, సభావత్ నరి, సభావర్ మల్లేష్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి పాలన నచ్చక బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్ ప్రియా రమేష్, బిఆర్‌ఎస్ కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, నాయకులు సంతోష్ కుమార్, గోపాల్, అంజి, హంజద్, శివరాం, దాస్య, గోపాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 300 కోటలకు అధిపతి శివాజీ మహారాజ్

★హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ

★మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 19): లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్థుడు, 300 కోటలకు అధిపతి శివాజీ మహారాజ్ హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ అని భారతీయ జనతా పార్టీ మీర్పేట్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ లు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ లో చందన చెరువు కట్టపై శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం వారు ఈ సందర్భంగా పసునూరి బిక్షపతి చారి మాట్లాడుతూ... ధర్మ పరిరక్షణలో వీరవిరాట్ గా 17 ఏళ్లకే శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. మొగల్ రాజులు కూడా వెనుకాడే విధంగా లక్షలాది సైన్యాన్ని తయారు చేసిన సమర్థులు 27 ఏళ్ల పాటు యుద్ధభూమిలో వెన్నుచూపని శత్రు భయంకరుడు 300 కోట్లకు అధిపతి కొన్ని వందల వేళ్ళు అయినా చత్రపతి శివాజీ ఖ్యాతి తగ్గదని అన్నారు. తులసి ముఖేష్ మాట్లాడుతూ... భారతీయుల ఆత్మగౌరవాన్ని అనంత శిఖరాలకు తీసుకు వెళ్లిన గొప్ప వ్యక్తి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు ఏ భీమ్ రాజు, గౌరీ శంకర్, కీసర జమున కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు స్థూల ప్రభాకర్, గడ్డం జగన్, హర్పిత చారి, హరిత రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చందు, గోపీనాథ్, సుధాకర్, సీత చంద్రశేఖర్ రెడ్డి, నవీన్ రాపల్లి కృష్ణమాచారి దయానంద్ చారి, స్వర్ణాచారి, చంద్రశేఖర్ చారి, బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలు పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంలో శుభాకాంక్షలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 19): సహకార రైతు సేవా సంఘం పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో బ్యాంకు చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపి జాతీయ జెండాను ఎగరవేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నరసింహారెడ్డి తో పాటు డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బంగారు బాబు, డైరెక్టర్లు పెత్తుల్ల పుల్లారెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, యెల్చల సుదర్శన్ రెడ్డి, తిరుపతి గిరీరాజ్, పెద్దబావి మోహన్ రెడ్డి, చిగురింత శ్రీరామ్ రెడ్డి, సంఘం సెక్రెటరీ పిండి నారాయణరెడ్డి, సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ సేవలు చిరస్మరణీయం: గణపతి చించోలే



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 19):హిందువుల సామ్రాజ్యానికి చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన సేవలు చిరస్మరణీయం అని, యువత ఆయన మార్గంలో నడవాలని శ్రీరామ కాలనీ బిజెపి నాయకులు గణపతి చించోలే కోరారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శ్రీ రామ కాలనీలోని ఆయన నివాసంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి, శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చించోలే మాట్లాడుతూ. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందని అన్నారు. దేశానికి శివాజీ మహారాజ్ చేసిన సేవలు మరువలేని అని అన్నారు. దేశం ధర్మం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి మారుతి, మనోహర్, దామోదర్, సంగమేష్, పి బాబురావు, బి నర్సింగ్, బి రాహుల్, అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారత వీరత్వానికి ప్రతీక శివాజీ మహారాజ్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 19):భారత వీరత్వానికి ప్రతీక శివాజీ మహారాజ్ అని బాబు జగ్గీవన్ రామ్ యువజన సంఘం మండల శాఖ వారు పేర్కొన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ గ్రామస్తులు బాబు జగ్జీవన్ రావు బాలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు తిమ్మని గిరిష్, గడ్డం వెంకటేష్, శివాజీ చౌక్ లో ఉన్న శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలదండలు వేసి స్వీట్లు పంచుకోవడం జరిగిందన్నారు. భారత జాతి వీరత్వానికి ప్రతిక భారతజాతి సగర్వంగా చెప్పుకునేదీరుడు యువతరానికి తరతరాలకు పౌరుషాజ్ఞ వివరించే దిక్సూచి మరాఠాల స్వరాజ్యం కోసం పోరాడి ప్రాణాలు సైతం అర్పించిన గొప్ప యోధులు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఆయన ఎంతోమందికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అన్నారు. శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలు మంచితనం ధర్మస్థాపన చేసిన పోరాటం ఎంతో మందికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, రజక సంఘం నాయకులు, అంజా బాల్రాజ్, నీరుడు శ్రీరాములు, మర్రి చంద్రశేఖర్, బాలాపూర్ బాబూ జగ్గీవన్ రామ్ సంఘం అధ్యక్షులు జొన్నాడ నర్సింగరావు, పగడాల ఉమేష్,ఇబ్రహీం యాదగిరి, గురువుని నర్సింహారావు, మరాఠీ నరసింహారావు, కిన్నెర ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధాలు చేసి తమ రాజ్యంలో ప్రజలందరికీ మంచి పరిపాలన అందించిన శివాజీ మహారాజ్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 19):మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ శివాజీ జయంతి వేడుకలలో

### 31వ డివిజన్లో పిల్లల ఆసుపత్రినీ ప్రారంభించిన మాజీ మేయర్



పాల్గొని, 31వ డివిజన్ శ్రీసాయి బాలాజి కాలనిలో సంజీవని పిల్లల ఆసుపత్రిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నాయకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, గిరి ముదిరాజ్, రాము గౌడ్, నిర్వాహకులు సంజీవ రెడ్డి, డాక్టర్లు ప్రదీప్ రెడ్డి, మౌనిక రెడ్డి, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, రామిడి వీర కర్ణ రెడ్డి, కోలన్ శంకర్ రెడ్డి, తిండు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గిరి ముద్రాజ్ యువకులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 21న పోలెపల్లి ఎల్లమ్మను దర్శించుకోనున్న సీఎం

- సీఎం పర్యటన నేపథ్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు
- బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

కొడంగల్, ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్): భక్తుల ఇలవేల్పు, మినీ మేడారంగా పేరొందిన కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలంలోని పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 21న సీఎం రేవంత్రెడ్డి హాజరు కానున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎల్లమ్మ దేవత దర్శనంతో ప్రచారాన్ని ప్రారంభించే రేవంత్రెడ్డి సీఎం హోదాలో మొదటి సారిగా పోలెపల్లికి రానుండటంతో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పోలెపల్లిలో పర్యటించి సీఎం పర్యటనకు బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లా ఎస్పీ వెంబడి పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



పోలీసు అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

# శివాజీ జయంతి లో ఒక్కటైన హిందూ, ముస్లిం నేతలు ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మరాఠా సామ్రాజ్య స్థాపనతో మొఘలుల గుండెల్లో వణుకు పుట్టించిన హిందూ సింహం చత్రపతి శివాజీ అని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డి అన్నారు. బుధవారం యూత్ కాంగ్రెస్ హిమాయత్ నగర్ డివిజన్ కార్యదర్శి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో హెూండా షోరూం ఎదురుగా చత్రపతి శివాజీ 396 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జ్యోతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీష్ గంగపుత్రలు ఇతర కాంగ్రెస్ నేతలతో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చరిత్రను గుర్తు చేశారు. హిందూ ,ముస్లింలు హిమాయత్ నగర్ డివిజన్లో ఒక్కటై హిందూ సామ్రాట్ జయంతిని ఘనంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. శివాజీ పాలన నేటి పాలకులకు ఆదర్శం కావాలని గుర్తు చేశారు. హిందూ, ముస్లిం భేదం లేకుండా అన్ని మతాలకు సమ ప్రాధాన్యతకు కల్పించిన గొప్ప రాజు అన్నారు. గుళ్ళ తో పాటు మసీదులను కట్టించి పరమత సహనాన్ని పాటించాడని అన్నారు. నేటి పాలకులు హిందూ, ముస్లింల ఐక్యతను విచ్ఛిన్నం చేసి అఖండ భారతావని విచ్ఛిన్నం చేసే కుట్రలకు తెరలేపటం సిగ్గుచేటు అన్నారు. శివాజీ జయంతి, వర్ధంతులను ఘనంగా జరపటం కాదని, ఆయన స్ఫూర్తిని అన్ని రాజకీయ పార్టీలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. శివాజీ ముస్లింలకు ఎన్నో ఉన్నత పదవులు కల్పించాలని అన్నారు. శివాజీ సర్వ సైన్యాధ్యక్షులు దౌలత్ ఖాన్, సిద్ధికులు ముస్లింలు అన్నారు. తన అంగరక్షకులలో అతి ముఖ్యుడైన ముస్లిం మదాని మెహతర్ శివాజీ ఆగ్రా కోటలో బంది అయినప్పుడు తప్పించుకునేందుకు సహాయపడ్డాడని వివరించారు. కనుక దేశాన్ని పాలించే ప్రస్తుత పాలకులు, శివాజీ యొక్క మతసామరస్యాన్ని గుర్తించి ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు సమాన అవకాశాలు కల్పించాలని హితోపదేశం చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ , యూత్ కాంగ్రెస్ నేతలు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

### చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ రాజస్థాపనకు వినలేని కృషి కొల్లా శంకర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 1 లో చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు యోగేష్ ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పాల్గొని చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఎన్ . నాగేంద్రబాబు మాట్లాడుతు చత్రపతి శివాజీ 17 ఏళ్ళ చిరుప్రాయంలోనే యుద్ధము చేసి , కోటలను గెలుస్తూ , మొగల్ సామ్రాజ్యం ఎదిరించారన్నారు. అదేవిధంగా దురాగతాలను చరమ గీతం పాడి భారతదేశానికి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని పరిరక్షించుట, భారతదేశ ఐక్యత పోరాటపటిమలో చత్రపతి శివాజీ స్ఫూర్తి కూడ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్ , అడబాల షణ్ముఖ, పోలే బోయిన శ్రీనివాస్ , బలిజేపల్లి శంకర్రావు, గోపి , శ్రీను బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ మార్కెట్లోకి తెనాలి డబుల్ హార్స్ - గల్ఫుడ్ 2025లో ఆకర్షణ



బంజారాహిల్స్, మేజర్ న్యూస్ :దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్లో జరిగిన గల్ఫుడ్ 2025 ప్రదర్శనలో తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ పాల్గొంది. "మా ఉత్పత్తులను ప్రపంచానికి చేరువ చేయడమే లక్ష్యం" అని గ్రూప్ సీఎండీ మోహన్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మిడిల్ ఈస్ట్ మార్కెట్లో ప్రవేశానికి ఇది మంచి అవకాశం అని చెప్పారు. ఈ వేడుకలో భారత ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ తెనాలి డబుల్ హార్స్ స్టాల్ను సందర్శించి, ప్రత్యేకంగా తయారు చేసిన మినపప్పు లడ్డూ రుచి చూసి, "అద్భుతం, అమృతతుల్యం" అంటూ ప్రశంసించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ప్రసాద్ కొప్పినేని మిల్లెట్ ఆధారిత ఆరోగ్యకరమైన కొత్త ఉత్పత్తులను పరిచయం చేశారు.తెనాలి డబుల్ హార్స్ భారతీయ సంప్రదాయ రుచులను గ్లోబల్ మార్కెట్కు తీసుకెళ్లే దిశగా కీలక ముందడుగులు వేస్తోంది. "నాణ్యతతో కూడిన ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను ప్రతి ఇంటికి అందించడమే మా లక్ష్యం" అని మోహన్ శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు.

### నేటితరం శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : వంశీ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :నేటితరం యువత చతపతి శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని వివేకానద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బాగ్ అమీర్ బిజెపి కార్యాలయంలో చత్రపతి శివాజీ మహారాజు జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ వంశి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వంశి రెడ్డి మాట్లాడుతూ దేశంలో హిందూ సామ్రాజ్య స్థాపనకు నడుం బిగించాలని అన్నారు. హైందవ ధర్మాన్ని కాపాడడానికి శివాజీ మహారాజ్ అనేక పోరాటాలు చేశారని అన్నారు. మహారాష్ట్ర హిందూ సామ్రాజ్య స్థాపనకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం బిజెపి సీనియర్ నాయకులు ఏ. గోపాల్ రావు, భాస్కర్ రెడ్డి , కే వేణు, డి రేణుక, సందీప్, రాజు, కోటి , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.